## పురుగు మందులపై ఆల్బాగ్ కంపెనీ అవగాహన..




**శెనార్తి మీడియా,ఆదిలాబాద్:**

ఆల్బాగ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ ఆధ్వర్యంలో ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో శుక్రవారం డీలర్ మీట్ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వచ్చిన కంపెనీ రీజినల్ మేనేజర్ టి.సుధాకర్ పంటల నిర్వహణ గురించి వివరించారు.అదేవిధంగా పంటలో వచ్చే సస్య రక్షణ పురుగు మందులు,తెగులు నిర్వహణపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ కంపెనీ టెరిటరీ మేనేజర్ కేమ సంతోష్,రాకేష్ రెడ్డి,యాకన్న తదితరులు పాల్గొన్నారు.

## పేదల సంక్షేమం కోసమే కాంగ్రెస్..



- ఆదిలాబాద్ అసెంబ్లీ ఇంచార్జ్ కంది శ్రీనివాస్ రెడ్డి..

**శెనార్తి మీడియా,ఆదిలాబాద్:**

పేద బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తోందని కాంగ్రెస్ ఆదిలాబాద్ ఇన్చార్జి కంది శ్రీనివాస రెడ్డి అన్నారు.పేదల వైద్య ఖర్చుల నిమిత్తం సీఎం సహాయ నిధి నుంచి వచ్చిన 14 లక్షల విలువ గల 27 చెక్కులను ఆయన లబ్ధిదారులకు శుక్రవారం అందజేశారు. సీఎంఆర్ఎఫ్ సహాయం కోసం తన క్యాంపు కార్యాలయంలో ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేశామని పేర్కొన్నారు.అంతకు ముందు ప్రజా దర్బార్ లో ప్రజలు తమ సమస్యలపై ఆయనకు వినతిపత్రాలు అందజేశారు. వివిధ సమస్యలపై ప్రజలిచ్చిన దరఖాస్తులను మంత్రులు, ప్రభుత్వ పెద్దల వద్దకు తీసుకెళ్లి పరిష్కారం కోసం కృషి చేస్తానని చెప్పారు.ఈ కార్యక్రమంలో నాయకులు గిమ్మ సంతోష్,నర్సింగ్, బండారి సతీష్,లోక ప్రవీణ్ రెడ్డి,అల్చెట్టి నాగన్న,మంచాల మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## మున్నూరు కాపు సంఘానికి నిధులు..



- కాంగ్రెస్ నేత అల్చెట్టి నాగన్న

**శెనార్తి మీడియా,ఆదిలాబాద్:** ఆదిలాబాద్ రూరల్ మండలం యాప ల్గూడా గ్రామంలో మున్నూరు కాపు సం ఘం అదనపు షెడ్డు కోసం నిధులు కేటాయించాలని అసెంబ్లీ ఇన్చార్జి కంది శ్రీనివాస్ రెడ్డికి వినతి పత్రం అందజేసినట్లు కాంగ్రెస్ నేత అలిచెట్టి నాగన్న పేర్కొన్నారు. దీనికోసం కంది శ్రీనివాస్ రెడ్డి సానుకూలంగా స్పందించి ఎస్డిఎఫ్ నిధుల కింద రూ.15 లక్షలు కేటాయిస్తానని హామీ ఇచ్చారన్నారు.ఇందులో అరిగేలా కిష్టయ్య, పాలెపు లక్ష్మారెడ్డి,కొప్పుల శీనారెడ్డి, ఆవుల దేవన్న తదితరులు పాల్గొన్నారు.

## పెన్షన్ డబ్బులు రికవరీ : ఇద్దరి అరెస్ట్

**నిజామాబాద్, సెప్టెంబర్ 19:** నిజామాబాద్ జిల్లా మామిడిపల్లి గ్రామ బీపీఎం బండి నరేంద్ర ఇంటి నుంచి రూ.8 లక్షల పెన్షన్ డబ్బులు దొంగిలించిన కేసులో ఇద్దరిని మాక్లూర్ పోలీసులు అరెస్ట్ చేశారు. నిందితులు నాగేపూర్‌కు చెందిన కొండమొల్ల రాకేష్ (19), ముబారక్ నగర్ బ్రాంచ్ అసిస్టెంట్ పోస్ట్‌మాస్టర్ పత్తి సాయి కుమార్ (23).వారి వద్ద నుంచి రూ.7.68 లక్షలు, రూ.32 వేలు, మోటార్ సైకిల్, ఐఫోన్ స్వాధీనం చేశారు. ఉద్యోగ రీత్యా సమాచారం తెలిసిన సాయి కుమార్ తన స్నేహితుడు రాకేష్‌తో కలిసి ఈ దొంగతనానికి పథకం వేసినట్లు ఏసీపీ రాజా వెంకట్ రెడ్డి తెలిపారు. పోలీసులు సమయోచితంగా వ్యవహరించడంతో మొత్తం డబ్బు రికవరీ అయింది.

# గంజాయితో జీవితాలను నాశనం చేసుకోవద్దు

- హుజూరాబాద్ ఏసీపీ వీ మాధవి
- మెట్టుపల్లిలో కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం






**శెనార్తి మీడియా, శంకరపట్నం:**

యువత గంజాయితో జీవితాలను నాశనం చేసుకోవద్దని హుజూరాబాద్ ఏసీపీ వీ మాధవి సూచించారు. శంకరపట్నం మండలం మెట్టుపల్లి గ్రామంలో శుక్రవారం ఉదయం కేశవపట్నం పోలీసులు కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రామ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ధ్రువీకరణ పత్రాలు లేని 52 వాహనాలను సీజ్ చేశారు. ఈ సందర్భంగా హుజూరాబాద్ ఏసీపీ మాధవి మాట్లాడారు. సంఘ విద్రోహక శక్తులకు అడ్డుకట్ట వేసేందుకే కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రామ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గ్రామంలో ఎవరైనా అపరిచితులు కనిపిస్తే స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. సోషల్ మీడియాలో ఇతరులను కించపరిచేలా పోస్టులు పెట్టి ఇబ్బందులు కొని తెచ్చుకోవద్దని సూచించారు. సైబర్ నేరగాళ్లు రోజుకో తరహాలో మోసాలకు పాల్పడుతున్నారని, జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఎవరైనా పోలీసులమంటూ వీడియో కాల్ చేసి డిజిటల్ అరెస్టు చేశామని చెబితే నమ్మొద్దన్నారు. డిజిటల్ అరెస్టులు ఉండవని స్పష్టం చేశారు. అపరిచితులు కాల్ చేసి బ్యాంకు వివరాలు, ఏటీఎం పిన్, ఇతర వివరాలు అడిగితే చెప్పొద్దని సూచించారు.

**గంజాయి బారిన పడొద్దు**

యువత గంజాయి బారిన పడి జీవితాలను నాశనం చేసుకోవద్దని సూచించారు. గంజాయి విక్రయించినా, తరలించినా, సేవించినా చట్టపరంగా చర్యలు తప్పవని హెచ్చరించారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు. రహదారి ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ తమ వంతుగా నిబంధనలు పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో హుజూరాబాద్ రూరల్ సీఐ పులి వెంకట్ , కేశవపట్నం ఎస్ఐ శేఖర్ రెడ్డి, పోలీసులు పాల్గొన్నారు.

# పాఠశాలల్లో బతుకమ్మ వేడుకలు





**శెనార్తి మీడియా, తాంసి :**

ఆదిలాబాద్ జిల్లా తాంసి మండల కేంద్రంలో నికేజీబీవీలో శుక్రవారం బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు... ఉపాధ్యాయునిలు, విద్యార్థినిలు బతుకమ్మలను పేర్చి, గౌరమ్మ కు ప్రత్యేక పూజలు నిర్వహించారు... బతుకమ్మ పాటలకు విద్యార్థి నులు, టీచర్లు నృత్యాలు చేశారు. లో ప్రత్యేక అధికారి ప్రియాంక, శ్రీవిద్య, సంగీత, సౌజన్య, తదితరులు పాల్గొన్నారు.

**చాంద్ పల్లి పాఠశాలలో**

**శెనార్తి మీడియా, బేల:** బేల మండలంలోని చాంద్ పల్లి బాలికల ఆశ్రమ పాఠశాలలో శుక్రవారం బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు... అనంతరం బతుకమ్మ పాటలకు నృత్యాలను చేశారు... సాంస్కృతి సాంప్రదాయ పండుగలలో బతుకమ్మ పండుగ ఒకటని, మహిళలు పెద్ద ఎత్తున నిర్వహించుకునే పండుగ బతుకమ్మ పండుగ అని ఉపాధ్యాయులు గుర్తు చేసుకున్నారు... ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నీలకంట్, వార్డెన్ ఆనంద్ రావ్, రామెల్లి సత్యనారాయణ, ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.





## టీబీని నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

**శెనార్తి మీడియా, శంకరపట్నం:** టీబీ రహిత గ్రామపంచాయతీల నిర్మాణమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఎంపీడీవో కృష్ణ ప్రసాద్ తెలిపారు. శుక్రవారం ఎంపీడీవో కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో టీబీ రహిత గ్రామపంచాయతీల పోస్టర్ ఎంపీఓ ప్రభాకర్, జిల్లా టిబి కోఆర్డినేటర్ రాజబాబుతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల వైద్య విభాగం సహకారంతో ప్రతి గ్రామంలో టిబి వ్యాధి పై అవగాహన కల్పించి, వ్యాధిని పూర్తిగా నిర్మూలించేందుకు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.



## మొలంగూర్‌లో ఆర్‌టీసీ డ్రైవర్‌పై దాడి

**శెనార్తి మీడియా, శంకరపట్నం:**

మొలంగూర్ అంబేద్కర్ చౌరస్తా వద్ద ఆర్‌టీసీ డ్రైవర్‌పై ముగ్గురు వ్యక్తులు దాడి చేసిన సంఘటన చోటుచేసుకుంది. హుజూరాబాద్‌కు చెందిన ఆర్‌టీసీ డ్రైవర్ టి. శ్రీనివాస్ (38) శనివారం సాయంత్రం 5:40 గంటలకు ఆముదాలపల్లి–మెట్‌పల్లి మార్గంలో బస్సు నడుపుతూ వెళ్తుండగా, బైక్‌పై వచ్చిన ముగ్గురు వ్యక్తులు సైడ్ ఇవ్వలేదని ఆగ్రహించి ఆయన కాలర్ పట్టుకుని దుర్భాషలాడుతూ కొట్టినట్లు సమాచారం. ఈ దృశ్యం బస్సు ప్రయాణికులతో పాటు స్థానికులు కూడా చూశారు. డ్రైవర్ ఫిర్యాదు మేరకు 100 నంబర్‌కు సమాచారం అందించగా పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు.

## రోడ్డు ప్రమాదంలో జీపీఓకు గాయాలు

**శెనార్తి మీడియా, శంకరపట్నం :**

శంకరపట్నం మండలం మెట్పల్లి పరిధిలో జిపిఓగా విధులు నిర్వర్తిస్తున్న చదువు విక్రమ్‌రెడ్డి గురువారం సాయంత్రం విధులు ముగించుకొని ఇంటికి వెళ్తుండగా బైక్ ప్రమాదానికి గురయ్యాడు. ఇల్లందకుంట గ్రామానికి చెందిన విక్రమ్‌రెడ్డి బైక్‌పై వెళ్తుండగా రహదారిపై పాము అడ్డం రావడంతో ఒక్కసారిగా బ్రేక్ వేయగా వాహనం అదుపు తప్పి కిందపడిపోయాడు. ఈ ప్రమాదంలో ఆయన చేయి విరిగినట్లు తెలిసింది. సమాచారం అందుకున్న తోటి జిపిఓలు అక్కడికి చేరుకొని గాయపడిన విక్రమ్‌రెడ్డిని జమ్మికుంట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. స్థానిక నియోజకవర్గం కాకుండా ఇతర నియోజకవర్గానికి కేటాయించడం వల్ల ప్రయాణ భారం పెరిగి ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తోందని తోటి జిపిఓలు వాపోయారు. స్థానిక నియోజకవర్గంలో ఉంటే ప్రజలకు మరింత సమయాన్ని కేటాయించి సేవలు అందించవచ్చని వారు అభిప్రాయపడ్డారు.

## పోషణ మాసంపై అవగాహన సదస్సులు






**శెనార్తి మీడియా, శంకరపట్నం:**

తాడికల్ హైస్కూల్లో పోషణ మాసం అవగాహన కార్యక్రమం జరిగింది. ఐసిడిఎస్ సూపర్వైజర్ అరుణ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ఎంఈఓ లక్ష్మీనారాయణ, డాక్టర్ శ్రావణ్ కుమార్ హాజరయ్యారు. కిశోర బాలికలకు జింక్ ఫుడ్, షుగర్ బోర్డుపై అవగాహన కల్పించి వ్యాసరచన పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతులు అందజేశారు. రక్తపరీక్షలు కూడా చేశారు. కార్యక్రమంలో డాక్టర్ శ్రావణి, సీహెచ్ఓ భాస్కర్, హెల్త్ సూపర్వైజర్ అనిల్, ఏఎన్ఎమ్, అంగన్వాడీ టీచర్లు, ఆశాలు, విద్యార్థులు పాల్గొన్నారు. మొలంగూర్ గ్రామంలో కూడా పోషణ మాసం లో భాగంగా అవగాహన కార్యక్రమాలు జరిగాయి. సూపర్వైజర్ పద్మ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మగవారితో వంటల పోటీలు, కిశోర బాలికలకు న్యూట్రిషన్ ఫుడ్‌పై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. బాలికలకు ఎనీమియా టెస్టులు చేయగా, తల్లులకు అవగాహన కల్పించారు. కార్యక్రమానికి ఆయుర్వేదిక్ డాక్టర్ శ్రీదేవి, హైస్కూల్ హెచ్ఎం నీరజ, ఏఎన్ఎమ్, అంగన్వాడీ టీచర్లు, ఆశాలు, తల్లిదండ్రులు, కిశోర బాలికలు పాల్గొన్నారు.